సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం । 5 । జూన్ । 2023



పుట్టుకొచ్చేశాయ్!

సాక్షి, పాడేరు: పుట్టగొడుగుల సీజన్ ప్రారంభమైంది. చింతపల్లి మండలం బవుడలో పెద్ద సైజులో ఉన్న వీటిని పిల్లలు సేకరించారు.



వేడెక్కుతున్న మన్యం 8లో

మన్యంలో అటవీ విస్తీర్ణం రోజురోజుకు తగ్గిపోతుండటంతో దాని ప్రభావం పర్యావరణంపై చూపుతోంది.



ఉత్తమ విద్యార్థులకు సన్మానం

అడవి బిడ్డలకు విద్యాదానంలో భాగంగా ఉత్తమ విద్యార్థులను ఘనంగా సత్కరించారు. 9లో

న్యూస్‌రీల్

విత్తన మహోత్సవానికి ఆహ్వానం



ఏడీఆర్ డాక్టర్ సురేష్‌కుమార్

చింతపల్లి రూరల్: గిరిజన రైతులు దిగుబడుల్లో మంచి ఫలితాలు సాధించాలంటే విత్తన ఎంపికపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రాంతీయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ సురేష్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ, గుంటూరులో జరిగే విత్తన మహోత్సవం కార్యక్రమానికి గిరి రైతులంతా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల విత్తనాలను ప్రదర్శిస్తారన్నారు. రైతులు ఈ కార్యక్రమానికి విచ్చేసి అవగాహన పొందాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

- పరిస్థితి విషమం



తీవ్రంగా గాయపడిన బాబూరావు

డుంబ్రిగుడ: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలోని కండ్రుం పంచాయతీ స్వర్ణగుడ గ్రామానికి చెందిన జన్ని బాబూరావు కాయగూరలు కొనుగోలు చేసేందుకు ఆదివారం ద్విచక్ర వాహనంపై అరకులోయ బయలుదేరాడు. అంత్రిగుడ సమీపంలో బైక్ అదుపుతప్పడంతో ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన అతని పరిస్థితి విషమంగా ఉంది. 108 వాహనంలో అరకులోయ ఏరియా ఆస్పత్రికి తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.బాబూరావు తాపీ మేస్త్రిగా జీవనం సాగిస్తున్నాడు.

శ్రమదానంతో రహదారికి మరమ్మతులు



శ్రమదానంతో రహదారిని బాగు చేసుకుంటున్న చీడిగొంది గిరిజనులు

గూడెంకొత్తవీధి: ప్రతిచిన్న అవసరానికి ప్రభుత్వంపై ఆధారపడే వారిని మనం రోజూ చూస్తుంటాం. తమ గ్రామానికి రహదారి బాగోకపోతే మండలంలోని చీడిగొంది గ్రామానికి చెందిన గిరిజనులు వారే సొంతంగా శ్రమదానంతో బాగు చేసుకుని ఆదర్శంగా నిలిచారు. తమ గ్రామానికి రహదారి నిర్మించాలని గతంలో పలుసార్లు అధికారులను అడిగామని పట్టించుకోనందున తామే సొంతంగా రహదారిని బాగుచేసుకుంటున్నట్టు గ్రామస్తులు తెలిపారు.

వడదెబ్బకు వ్యవసాయకూలీ మృతి

రాజవొమ్మంగి: స్థానిక రేషన్‌డిపో సమీపంలో నివాసం ఉంటున్న పరిశం అప్పారావు (అబ్బులు) (50) ఆదివారం ఇంటి వద్దనే ఎండ తీవ్రత, వడదెబ్బకు గురై మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పారావు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో 108కు సమాచారం అందించారు. ఈ లోగానే మృతి చెందినట్టు కుటుంబీకులు తెలిపారు.

గంజాయి స్వాధీనం.. ముగ్గురి అరెస్టు



గంజాయి నిందితులతో పోలీసులు

జి.మాడుగుల: గిరిజన ప్రాంతాల్లో కొనుగోలు చేసిన గంజాయిని మైదాన ప్రాంతాలకు తరలిస్తున్న ముగ్గురిని స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. జి.మాడుగుల-పాడేరు రోడ్డు మార్గంలో మత్స్యపురం జంక్షన్ వద్ద ఆదివారం పోలీసులు వాహన తనిఖీల్లో భాగంగా కారును పరిశీలించగా 24 కిలోల గంజాయి పట్టుబడింది. కారులో ఉన్న కర్ణాటకకు చెందిన జోమన్, కేరళకు చెందిన జోస్‌పాల్ జి.మాడుగుల మండలం సలమరంగి గ్రామానికి సిద్దేశ్వరరావును అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. వీరి నుంచి రూ.28 వేల నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్‌ఐ తెలిపారు.

ఒడిశా గంజాయికి.. ఆంధ్రాలో చెక్!

జిల్లాలో గంజాయి సాగు, రవాణాను పోలీసు యంత్రాంగం కట్టడి చేస్తున్నా ఒడిశా నుంచి భారీగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలిపోతోంది. కాసులకు కక్కుర్తిపడి పోలీసు శాఖలో కొంతమంది స్మగ్లర్లకు సహకరిస్తున్నారు. ఈ విధంగానే ఇటీవల మోతుగూడెం ఎస్‌ఐ, కానిస్టేబుల్ పట్టుబడటంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిఘాను మరింత కట్టుదిట్టం చేశారు.

- మాఫియా రెచ్చిపోతుండటంతో నిఘా మరింత కట్టుదిట్టం
- చింతూరు సర్కిల్‌లో 10 వేల కిలోలకు పైగా స్వాధీనం
- 40 కేసుల వరకు పైగా నమోదు
- ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు



పర్యాటకుల బస్సులో గంజాయి తరలిస్తూ ఇటీవల పట్టుబడిన నిందితులు



ఇటీవల చింతూరులో భారీగా పట్టుబడిన గంజాయి

చింతూరు: ఒడిశాలో పండిస్తూ ఆంధ్రా మీదుగా జరుగుతున్న గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రత్యేక నిఘాతో గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నారు. ఇటీవల ఏజెన్సీలో భారీగా గంజాయి పట్టుబడటం చూస్తే గంజాయి మాఫియా ఎంతగా రెచ్చిపోతుందో అర్థమవుతోంది.

- చింతూరు సర్కిల్‌లో 2019 నుంచి ఇప్పటివరకు డొంకరాయి, మోతుగూడెం, చింతూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 10 వేల కిలోలకు పైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 40కు పైగా కేసులు నమోదు చేశారు.
- నిత్యం వాహనాల తనిఖీలతో గంజాయి అక్రమ రవాణాకు పోలీసులు అడ్డుకట్ట వేస్తున్నా స్మగ్లర్లు ఏదొకరకంగా ఇతర రాష్ట్రాలకు తరలించేస్తున్నారు. ప్రధానంగా గంజాయి సాగు, రవాణాకు ఒడిశా సరిహద్దులను అడ్డాగా చేసుకుని ఆంధ్రా మీదుగా తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాలకు తరలిస్తూ యువతను గంజాయి మత్తులో ముంచుతూ బానిసలను చేస్తున్నారు.

గంజాయి సాగు ఇలా

సరిహద్దులో ఉన్న ఒడిశా రాష్ట్రం మల్కనగిరి జిల్లా చిత్రకొండ బ్లాక్ పరిధిలో గంజాయిని విరివిగా పండిస్తున్నారు. ఈ ప్రాంతంలోని కుర్మనూరు, నిమ్మనూరు, రాశిబేడ, గిల్లమడుగు, సన్యాసిగూడ, అల్లూరుకోట, గుర్రలూరు, దంతుగూడ, పప్పులూరు ప్రాంతాల్లో ఏటా రెండు పంటలుగా గంజాయిని సాగు చేస్తున్నారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు మొదటి పంట, డిసెంబరు నుంచి మే వరకు రెండో పంట పండిస్తున్నారు. తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రకు చెందిన స్మగ్లర్లు ఈ ప్రాంత గిరిజనులకు ప్రలోభపెట్టి, ముందుగా పెట్టుబడులు పెట్టి గంజాయి సాగు చేయిస్తున్నారు. ఈ ప్రాంతంలో శీలావతి గంజాయి రకాన్ని అధిక విస్తీర్ణంలో పండిస్తున్నారు.

ప్రత్యేక నిఘాతో అడ్డుకట్ట

ఈ ప్రాంతంలో గంజాయిని పట్టుకోవడంలో పోలీసుశాఖ కీలకపాత్ర పోషిస్తోంది. గంజాయి అక్రమ రవాణాపై గట్టి నిఘా పెట్టిన పోలీసులు నిరంతరం వాహనాల తనిఖీ ద్వారా స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారు.

- ఒడిశా నుంచి వస్తున్న గంజాయిని బచ్చులూరు, మంగంపాడు, డొంకరాయి, సుకుమామిడి, లక్కవరం జంక్షన్ వంటి నిల్వ చేస్తున్నారు. వీటిని గుర్తించిన పోలీసులు నిఘాను ముమ్మరం చేశారు.

డైనమిక్ చెక్‌పోస్టుల ఏర్పాటుతో..

రవాణా జరిగే ప్రధాన ప్రాంతాలను గుర్తించి డైనమిక్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు చిన్న, చిన్న రూట్లపై దృష్టి సారించారు. సరిహద్దు రాష్ట్రాల పోలీసులను సమన్వయం చేసుకుంటూ గంజాయి స్మగ్లర్ల జాడలను కనిపెడుతున్నారు. నిరంతర పర్యవేక్షణకు గాను ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పెట్రోలింగ్ చేపడుతున్నారు. వాహనాల రాకపోకలపై ప్రతి పోలీసుస్టేషన్ వద్ద సీఆర్పీఎఫ్ పోలీసులతో వివరాలు సేకరిస్తున్నారు. గంజాయి రవాణాలో పోలీసుల ప్రమేయముంటే కఠిన చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి స్మగ్లర్లకు సహకరించే అవకాశమున్న సరిహద్దు గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గంజాయి వల్ల కలిగే అనర్థాల గురించి వివరిస్తున్నారు.

ఎస్‌ఐ, కానిస్టేబుల్‌పై చర్యలు

ఇటీవల చింతూరు సబ్ డివిజన్ పరిధిలోని మోతుగూడెంలో చోటు చేసుకున్న గంజాయి ముడుపుల వ్యవహారంలో ఎస్‌ఐ సత్తిబాబు, కానిస్టేబుల్ శివను అరెస్టు చేశారు. నెల్లూరులో పట్టుబడిన గంజాయి కారు వ్యవహారంలో వారిపై అక్కడి ఎస్‌ఈబీ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు లొంగిపోవడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ముడుపులు తీసుకుని గంజాయి కారును వదిలేశారన్న అభియోగంపై మోతుగూడెం పోలీస్‌స్టేషన్‌లో కూడా వారిపై కేసు నమోదైంది.

ప్రత్యేక నిఘా

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చింతూరు సబ్ డివిజన్ పరిధిలో గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేశాం. ప్రతివారం సిబ్బందితో సమీక్ష నిర్వహించి గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గంజాయి రవాణాలో సిబ్బంది ప్రమేయం ఉందని నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకుంటాం.

– రాహుల్‌మీనా, ఏఎస్పీ, చింతూరు

ఉత్సవ విగ్రహాన్ని తాకిన సూర్యకిరణాలు



ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం పాడేరులోని మోదకొండమ్మతల్లి ఆలయ గర్భగుడిలోని అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆదివారం ఉదయం సూర్యకిరణాలు తాకాయి. ఉదయం 6.10గంటల సమయంలో ఈ దృశ్యాన్ని భక్తులు వీక్షించారు. అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం కుంకుమార్చన నిర్వహించారు.

- సాక్షి,పాడేరు:

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

- రేపటితో ముగియనున్న గడువు

చింతపల్లి రూరల్: స్థానిక ఐటీఐలో మొదటి విడత ప్రవేశాలకు ఈ నెల ఆరో తేదీతో గడువు ముగుస్తుందని ప్రిన్సిపాల్ కె.రాజారావు తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆదివారం ఆయన ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి ఒరిజినల్ ధ్రువపత్రాలతో సమీప ఐటీఐకు వెళ్లి వెరిఫికేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 9866108607, 9494377833 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

హిమ సోయగం



మన్యంలో వేసవిలోనూ పొగమంచు అందాలు కనువిందు చేస్తున్నాయి. అరకు-విశాఖ ప్రధాన రహదారిని ఆనుకుని ఆదివారం ఉదయం ఆరుగంటలకే పొగమంచు దట్టంగా కమ్ముకోవడంతో ప్రకృతి అందాలు ఆవిష్కృతమయ్యాయి.

- అనంతగిరి

కేసుల్లో పట్టుబడిన వాహనాలకు 6న వేలం

అడ్డతీగల: స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ నేరాల్లో పట్టుబడిన నాలుగు మోటార్ వాహనాలకు ఈనెల ఆరో తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎస్‌ఐ అప్పలరాజు తెలిపారు. నాటుసారా, అక్రమ మద్యం కేసుల్లో గతంలో పట్టుబడిన నాలుగు మోటార్ సైకిళ్లకు వేలం నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. అదేరోజు ఉదయం 10 గంటలకు స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో వేలం నిర్వహిస్తామన్నారు. వేలంలో పాల్గొనదలిచిన వారు ఆధార్ జిరాక్స్ కాపీ తీసుకురావాలన్నారు. ధరావత్తు సొమ్ము జమ చేసి వేలంలో పాల్గొనాలని సూచించారు. వేలంలో వాహనం దక్కించుకున్న వారు పాడిన మొత్తాన్ని వెంటనే అక్కడే 18 శాతం జీఎస్టీతో చెల్లించవలసి ఉంటుందన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాయితీపై నాణ్యమైన విత్తనాలు
- రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు



కొత్తాడలో వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్

గంగవరం : రైతు సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్(బాబు) అన్నారు. ఆదివారం కొత్తాడ రైతు భరోసా కేంద్రం ఆవరణలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ రైతులకు 90శాతం రాయితీపై ప్రభుత్వం అందజేస్తున్న వరి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విత్తనాల విషయంలో దళారులు, వ్యాపారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ రైతులు సాగు చేసే ప్రతీ పంట వివరాలను రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటకు నష్టం జరిగితే పరిహారం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి క్వింటాకు రూ.2,040 ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. మండలంలో 2,935 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయశాఖ ఏడీఏ సావిత్రి మాట్లాడుతూ మండలంలో 1155 క్వింటాళ్ల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు కేఎస్.ప్రభాకర్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, మొల్లేరు సొసైటీ డైరెక్టర్ వైఎస్.ప్రసాద్, సీఈవో బి.జయరాజు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఏ.అప్పలరాజు, సర్పంచ్‌లు శారపు కామరాజుదొర, కుంజం లక్ష్మి, పాతర రమణమ్మ, మండల సచివాలయ కన్వీనర్ మాగంటి శ్రీను, పంచాయతీ కార్యదర్శి అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఈదురు గాలుల బీభత్సం



జి.మాడుగులలో వడగళ్లు



అప్పలరాజుపేటలో కురుస్తున్న వర్షం



మృతి చెందిన మేకలు



జి.మాడుగుల మండలం కులుపాడు ప్రాంతంలో పంటభూముల మీదుగా ప్రవహిస్తున్న వరదనీరు



కొండపల్లి వద్ద రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్టు



ఆడాకులలో పైకప్పు దెబ్బతిన్న ఇల్లు

సాక్షి,పాడేరు: మన్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి కుండపోతగా భారీ వర్షం కురిసింది. జి.మాడుగుల, చింతపల్లిలో పొలాల్లో ఉంచిన రబీ వరి పనలు ముంపునకు గురయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో వ్యవసాయ భూముల మీదుగా వరదనీరు ప్రవహించింది. ప్రధాన వాగులు, గెడ్డల్లో వరద ఉధృతి నెలకొంది. ఖరీఫ్ వ్యవసాయ పనులకు ఉపయోగపడుతుందని వ్యవసాయశాఖ తెలిపింది.

జీలుగుమెట్టలో మేకలు మృతి

చింతపల్లి రూరల్: మండలంలోని బెన్నవరం పంచాయతీలో జీలుగుమెట్టలో ముర్ల అప్పన్న చెందిన నాలుగు మేకలు పిడుగుపాటుకు మృతి చెందాయి. ఆదివారం మేతకు తీసుకువెళ్లగా పిడుగుపడటంతో మృతి చెందినట్టు అప్పన్న తెలిపాడు.

అనంతగిరి: మండలంలోని ఆదివారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఉదయం ఎండతీవ్రత అధికంగా ఉంది. మధ్యాహ్నం నుంచి వాతవరణంలో మార్పుచోటుచేసుకుంది. భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయయం అయ్యాయి. ఘాట్‌రోడ్డులోని ప్రధాన రహదారిపై వరదనీరు భారీగా ప్రవహించింది. భీసుపురం కాఫీ ప్లాంటేషన్ సమీపంలోని రోడ్డుకు ఆనుకుని ఉన్న జలపాతం ఉరకలేస్తూ ప్రవహించింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

రాజవొమ్మంగి: మండలంలో ఆదివారం సాయంత్రం గంటన్నరకు పైగా ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. జనజీవనం స్తంభించింది. ఎండతీవ్రతకు ఉక్కపోతకు గురైన ప్రజలకు వాతావరణం చల్లబడటంతో ఉపశమనం లభించింది. కొండపల్లి సమీపంలో ఈదురు గాలులకు ప్రధాన రహదారిపై భారీ చెట్టు కూలిపోయింది. వాహన రాకపోకలపై ప్రభావం చూపింది.

జి.మాడుగులలో వడగళ్ల వాన

జి.మాడుగుల: మండలంలో ఉరుములు, మెరుపులతో వడగళ్ల వాన కురిసింది. పోతురాజుగెడ్డ, మత్స్యగెడ్డ, కోడిమామిడి గెడ్డ, దేవుని గెడ్డ, సంగం గెడ్డల్లో ప్రవాహ ఉధృతి నెలకొంది. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పాడేరు-జి మాడుగుల, నుర్మతి, సొలభం, వంజరి గడుతూరు మార్గాల్లో వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు.


కొయ్యూరు: మండలంలో మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత నెలకొంది. ఆ తరువాత ఈదురు గాలులతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉరుములు, మెరుపులతో అరగంట సేపు వర్షం కురిసింది. వరి నారుమడుల తయారీకి ఉపయోగ పడుతుందని గిరి రైతులు తెలిపారు. ఆదివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు ఆడాకులలో అప్పన దాసు ఇంటిపై కప్పు దెబ్బతింది. సుమారు రూ.లక్ష వరకు ఆస్తినష్టం వాటిల్లిందని బాధితుడు దాసు తెలిపారు.

చట్రాయిపుట్టులో విషాదం

- పిడుగుపాటుకు వృద్ధుడి మృతి
- చీడిపుట్టులో ఇద్దరికి అస్వస్థత



పిడుగుపాటుకు మృతి చెందిన వృద్ధుడు బుద్దు



పిడుగుపాటుకు చీలిన సిల్వర్ వోక్ చెట్టు



గాయపడిన భూషరావు



అస్వస్థతకు గురైన కొండబాబు

హుకుంపేట: మండలంలోని ఆదివారం కురిసిన భారీ వర్షానికి ముగ్గురు వ్యక్తులు పిడుగుపాటుకు గురయ్యారు. వీరిలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు అస్వస్థతకు గురయ్యారు. మండలంలోని చట్రాయిపుట్టు గ్రామానికి చెందిన వృద్ధుడు గోమంగి బుద్దు (65) ఆదివారం గ్రామ సమీపంలో పశువులు కాసేందుకు వెళ్లాడు. భారీ వర్షం కురుస్తుండటంతో ఇంటికి బయలుదేరాడు. ఈ సమయంలో గ్రామ సమీపంలో పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకుని ఇంటికి తీసుకువెళ్తుండగా మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మండలంలోని గడికించుమండ పంచాయతీ చీడిపుట్టు గ్రామానికి చెందిన పాంగి కొండబాబు, కటేషి భూషరావు పిడుగుపాటుకు అస్వస్థతకు గురయ్యారు. వర్షం కురుస్తుండటంతో మామిడి చెట్టుకింద ఉన్నారు. పక్కనే ఉన్న సిల్వర్ ఓక్‌చెట్టుపై పిడుగు పడటంతో స్పృహ కోల్పోయారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకుని 108 వాహనంలో హుటాహుటిన పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం బాగానే ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వివాహితల అదృశ్యం

గొలుగొండ : మండలంలో ఏఎల్‌పురం, లింగంపేటకు గ్రామాలకు చెందిన ఇద్దరు వివాహిత మహిళలు, చిన్నారి అదృశ్యం అయినట్టుగా కటుంబ సభ్యులు ఫిర్యాదులు చేసినట్టు కృష్ణదేవిపేట ఎస్‌ఐ ఉపేంద్ర తెలిపారు. ఏఎల్‌పురానికి చెందిన వివాహిత మంజేటి అరుణ(23), ఈ నెల 2వ తేదీన తెల్లవారి నుంచి కనిపించలేదని భర్త ఫిర్యాదులు చేశారని తెలిపారు. లింగంపేట గ్రామానికి చెందిన వివాహిత నల్లబెల్లి దివ్య(25) తన కుమార్తె(3) సంవత్సరాల కుమార్తెతో గత నెల 27 నుంచి కనిపించలేదని భర్త ఫిర్యాదులు చేయడంతో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. వీరు ఆచూకీ తెలిసిన వారు కృష్ణదేవిపేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సంప్రదించాల్సిన నంబర్లు 9440904240 తెలపాలని కోరారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు
- Advt. Feature

ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు
పచ్చని చెట్లను పెంచండి..
ఓజోన్ పొరను కాపాడండి..
మొక్కలు నాటండి.. నాటించండి..
వాహన కాలుష్యాన్ని తగ్గించండి
ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించండి
VERDANT LIFE SCIENCES PVT. LTD.
Office : Parkview Residency, D.No. 5-5-35/40/5 & 5-5-35/38/1, Flat No. 502, Pushpak Co-op Society, Prashanthi Nagar, Kukatpally, Hyderabad - 72. Ph: +91 40 23077801, T: +91 40 23077800
Plant : Plot No.55, JNPC, Parawada, VSP, A.P. www.verdantpharma.com

ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు
మొక్కలు నాటండి.. నాటించండి..
వాహన కాలుష్యాన్ని తగ్గించండి..
పర్యావరణాన్ని పరిరక్షించండి.. జీవుల మనుగడకు సహకరించండి..
పచ్చని చెట్లను పెంచండి..
ఓజోన్ పొరను కాపాడండి..
LAURUS Labs
Knowledge Innovation Excellence
Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021. INDIA

ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు
వృక్షో రక్షతి రక్షితః
ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించండి.
మొక్కలు నాటండి.. నాటించండి.
మొక్కలే మనకు జీవనాధారం.
PharmaZell
PharmaZell (India) Private Limited
Plot No.115, Ramky Pharma City (India) Ltd. SEZ, Parawada, Visakhapatnam-19
Ph: +91 8924 236015/19, 9704440169, Fax : +91 8924 236016 www.pharmazell.com

వేడెక్కుతున్న మన్యం

- మన్యంలో తగ్గుతున్న అటవీ విస్తీర్ణం
- వర్షపాతంపై ప్రభావం
- నేడు పర్యావరణ పరిరక్షణ దినోత్సవం

అరుదుగా పిడుగులు పడే అవకాశం ఉంది...అప్రమత్తంగా ఉండాలని ఒకప్పుడు విపత్తుల నిర్వాహణ శాఖ నుంచి హెచ్చరికలు వచ్చేవి... ఇప్పుడు ప్రతీరోజూ పిడుగులు పడే ప్రమాదం ఉందని, జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు వస్తున్నాయి. దీనికి భూతాపం కారణంగా నిపుణులు చెబుతున్నారు. కార్బన్ ఉద్గారాల వాడకం పెరగడంతో ఉష్ణోగ్రతలు కూడా పెరిగిపోతున్నాయంటున్నారు. దీని ప్రభావం చల్లగా ఉండే మన్యంపై కూడా పడుతోంది.

కొయ్యూరు: అల్లూరి జిల్లా పాడేరు డివిజన్‌లో కొండలు 25–40 డిగ్రీల ఏటవాలుగా ఉంటాయి. ఏటా 1,200 ఎంఎం వర్షపాతం నమోదవుతుంది. పడిన వర్షం మైదాన ప్రాంతనికి తరలిపోతోంది. ఒకప్పుడు మన్యంలో ఏడాదిలో 200 రోజులకు పైగా వర్షం కురిసేది. గడచిన కొన్ని సంవత్సరాల నుంచి తగ్గిపోతూ వస్తుంది. తక్కువ రోజుల్లో ఎక్కువ వర్షం కురుస్తుంది. దీని మూలంగా మన్యంలో పండే అల్లం, పసుపు లాంటి వాణిజ్య పంటలకు నష్టం వాటిల్లుతుంది. రానున్న రోజుల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కాఫీ సాగుపై కూడా ప్రభావం చూపించే వీలుందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. పోడు పేరిట అడవి నాశనమవుతోందని, దీంతో వాతావరణంలో ఆక్సిజన్ శాతం తగ్గిపోయి కార్బన్‌తో పాటు సల్ఫర్, ఇతర వాయువులు పెరిగి భూ వాతావరణం వేడెక్కుతోందంటున్నారు. ఫలితంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వ్యవసాయంపై కూడా ప్రభావం చూపుతుంది. దాదాపు దిగుబడిలో 10–15 శాతం పడిపోతుంది. ఇది రైతులకు ప్రమాదం. ఇక రుతువులలో మార్పులు రావడం మరింతగా ఆందోళనకు గురిచేస్తుంది.



నరికివేతకు గురైన అడవి

ఉనికికే ప్రమాదం

ఫ్యాక్టరీలు, వాహనాల నుంచి వెలువడుతోన్న అనేక రకాల వాయువుల మూలంగా భూతాపం పెరిగిపోతోంది. దీని ప్రభావం మన్యంపై కూడా కొంత వరకు ఉంటుంది. చెట్లను పెంచితేనే భూ తాపం తగ్గుతుంది. మన్యంలో ఇప్పుడు ఏటా అవి పెరిగిపోతున్నాయి. మానవుని ఉనికికే ప్రమాదంగా మారుతుంది. ప్లాస్టిక్, పాలిథిన్‌ను అరికట్టాలి. ప్రతి ఒక్కరూ ప్రకృతిని రక్షించేందుకు కృషి చేయాలి. పర్యావరణానికి హాని చేయని అభివృద్ధిని కోరుకోవాలి.

– శ్రీనివాస్, బోటనీ అధ్యాపకుడు, గురుకుల కళాశాల, కొయ్యూరు

రుతువుల గమనంలో మార్పు ప్రమాదం



మారుతోన్న వాతావరణం ప్రమాదంగా మారింది. మన్యంలోనే ఉష్ణోగ్రతలు ఏటా పెరిగిపోతున్నాయి. వేసవిలో కూడా చల్లగా ఉండే మన్యంలో ఇప్పుడు వేడి కనిపిస్తుంది. ఇక కొన్ని సంవత్సరాలుగా రుతువులు(సీజన్)లో వచ్చే మార్పులను గమనిస్తున్నాం. దీని మూలంగా రైతులకు తీరని నష్టం వాటిల్లుతుంది. సీజన్ వారిగా పంటలను వేసే రైతులు వాటిలో వచ్చే మార్పుతో ఇబ్బందులు పడతారు. వాతావరణంలో మార్పులు మానవునిలో రోగాలను పెంచుతుంది. పర్యావరణ రక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలి. లేకుంటే మానవుడి మనుగడ కష్టంగా మారుతుంది. దీనిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం.

– సూర్యనారాయణ పడాల్, డీఎఫ్‌వో, చింతపల్లి

టిప్పర్‌ను ఢీకొన్న లారీ



లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్‌కు చికిత్స అందిస్తున్న 108 సిబ్బంది

ఎటపాక: జాతీయ రహదారిపై ఆగి ఉన్న టిప్పర్‌ని ఎదురుగా వచ్చిన లారీ ఢీకొట్టిన ఘటన ఆదివారం ఎటపాక మండలం బాసవాగు సమీపంలో జరిగింది. రిపేరుకు గురైన టిప్పర్ బాసవాగు సమీపంలో రహదారి పక్కన గత మూడు రోజుల నుంచి నిలిపి ఉంచారు. అయితే ఆదివారం మధ్యాహ్నం చత్తీస్‌గఢ్ నుంచి చెన్నై వెళ్తున్న లారీ ఆగి ఉన్న టిప్పర్‌ను ఎదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ ముందు భాగం నుజ్జు నుజ్జు కాగా డ్రైవర్ క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయాడు. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది అక్కడకు చేరుకుని తీవ్ర గాయాలైన డ్రైవర్ తంగవేలుకు లారీలోనే చికిత్స అందించారు. పోలీసుల ఘటనా ప్రాంతానికి చేరుకుని డ్రైవర్‌ను అతికష్టం మీద డ్రైవర్‌ను బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్‌కు కాలు విరగ్గా చేతులు, తలకు తీవ్ర గాయాలైనట్టు ఎస్‌ఐ పార్థసారథి తెలిపారు.

గంజాయితో ముగ్గురి అరెస్టు



పట్టుబడిన గంజాయి, నిందితులతో పాటు జడ్డంగి ఎస్‌ఐ షరీఫ్ తదితర పోలీసు సిబ్బంది

రాజవొమ్మంగి : జడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో ముగ్గురు వ్యక్తులు మోటారుసైకిల్‌పై 10 కిలోల గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు. శనివారం జరిగిన ఈ కేసు వివరాలు పోలీసులు ఆదివారం రాత్రి వెల్లడించారు. నిందితులు గంజాయిని ధారకొండలో కొనుగోలు చేసి రాజమహేంద్రవరం తరలిస్తుండగా పట్టుకొన్నామని జడ్డంగి ఎస్‌ఐ షరీఫ్ తెలిపారు. ఈ ముగ్గురూ తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ జిల్లాలకు చెందిన వారన్నారు. నిందితుల నుంచి రూ. 2,520 నగదు, మోటారుబైక్, గంజాయిని స్వాధీనం చేసుకొన్నామన్నారు.

తుదిదశకు బదిలీల ప్రక్రియ..!

- ఫైనల్ సీనియారిటీ జాబితాలు విడుదల
- అన్ని కేడర్ల ఖాళీల ప్రదర్శన. నేటి నుంచి వెబ్ ఆప్షన్లు
- ఆన్‌లైన్ బదిలీల్లోనూ అయ్యవార్లు అడ్డదారులు
- స్టేషన్ సీనియారిటీ తప్పిదాలపై ఫిర్యాదుల వెల్లువ
- దరఖాస్తుల పరిశీలనలో విద్యాశాఖాధికారుల అలసత్వం



విశాఖ డీఈవో కార్యాలయం



ఫిర్యాదులు ఇస్తున్న ఉపాధ్యాయులు

విశాఖ విద్య: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలోని ఓ స్కూల్ అసిస్టెంట్ (బయాలజీ) 9.0801 పాయింట్లకు గాను 17.4960 పాయింట్లు వేసుకోవటంతో సీనియారిటీ జాబితాలో ముందుకెళ్లారు. స్టేషన్ సీనియారిటీ పాయింట్లు తప్పిదాలను గుర్తించిన కొంతమంది ఉపాధ్యాయులు తమకు అన్యాయం జరుగుతుందంటూ డీఈవో కార్యాలయ అధికారులుకు ఫిర్యాదు చేశారు. రేషనలైజేషన్‌కు గురైన వారికి మేలు చేయాలని, స్టేషన్ సీనియారిటీ పాయింట్లు నమోదులో ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించింది. దీన్ని సాకుగా తీసుకున్న కొంత మంది అయ్యవార్లు బదిలీల్లో మంచి ప్రదేశాల దక్కించుకోవాలనే దుర్బిద్ధితో అడ్డదారులు తొక్కారు. ఫైనల్ సీనియారిటీ జాబితాలో ఇలాంటి వారు చాలా మందే ఉన్నారని తప్పిదాలను గుర్తించిన ఉపాధ్యాయులు ఫిర్యాదులు చేసేందుకు విశాఖలోని డీఈవో కార్యాలయానికి క్యూ కడుతున్నారు.

ఫైరవీలకు చెక్ పెట్టాలనే ఆన్‌లైన్ బదిలీలు

మాన్యువల్ బదిలీల కోసమని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు పట్టుబట్టినా, పారదర్శకతకు పెద్ద పీట వేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆన్‌లైన్ బదిలీలకే మొగ్గు చూపింది. దరఖాస్తుల మొదలు ఫైనల్ సీనియార్టీ జాబితా ప్రదర్శన వరకు ఎంఈవో, డెప్యూటీ డీఈవో, డీఈవో స్థాయిలో సమగ్ర పరిశీలన చేసేలా ఉన్నతాధికారులు స్పష్టమైన విధి విధానాలు రూపొందించారు. కానీ ప్రభుత్వ విధానాలపై పనిగట్టుకొని వ్యతిరేకించే ఓ ఉపాధ్యాయ సంఘం నాయకుల కనుసన్నుల్లోనే డీఈవో కార్యాలయ అధికారులు అంటగాకుతూ జాబితాలపై పరిశీలన చేస్తుండటంతో తమకు అన్యాయం జరుగుతుందని పలువురు ఉపాధ్యాయులు అంటున్నారు.

లోపం ఎక్కడుంది

ఉపాధ్యాయుల బదిలీల్లో ప్రయారిటీ పాయింట్లు కీలకంగా ఉంటాయి. స్టేషన్ సీనియారిటీ పాయింట్లు నమోదులో తప్పిదాలకు ప్పాలడితే, అలాంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని ముందుగానే విద్యాశాఖాధికారులు హెచ్చరించారు. కానీ కొంతమంది వీటిని పెడచెవిన పెట్టినట్లు ప్రస్తుత పరిణామాల భట్టి తెలుస్తోంది. అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలో అన్ని కేడర్లుకు చెందిన ఉపాధ్యాయులు 78 మంది బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. తక్కువగా దరఖాస్తులు వచ్చిన ఇలాంటి చోట కూడా ఫైనల్ సీనియారిటీ జాబితాల్లో తప్పిదాలు బయటపడుతుండటంతో లోపం ఎక్కడ జరిగిందనేది ఉన్నతాధికారుల పరిశీలన చేయాల్సి ఉంది.

ఖాళీల జాబితా విడుదల

ఉమ్మడి విశాఖ జిల్లా ప్రాతిపదికన బదిలీలు జరుగుతుండగా 6,088 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో కంపల్సరీ ట్రాన్స్‌ఫర్ 1,997 మంది ఉన్నారు. తప్పనిసరి బదిలీల్లో అత్యధికంగా 1,394 మంది సెకండరీ గ్రేట్ టీచర్లు కాగా గ్రేడ్ –2 హెచ్‌ఎం 105, మిగతా 498 స్కూల్ అసిస్టెంట్ కేడర్‌కు చెందిన వారు ఉన్నారు. సీనియారిటీ జాబితాలు ఇప్పటికే విడుదలయ్యాయి. కాగా ఉమ్మడి విశాఖ పట్నం జిల్లాలోని అన్ని కేడర్ల ఖాళీల జాబితాను ఆదివారం ప్రకటించారు.

నేటి నుంచి వెబ్ ఆప్షన్లు

సోమ మంగళవారాల్లో గ్రేడ్–2 హెచ్‌ఎంలు వెబ్‌ఆప్షన్లు ఎంచుకోవచ్చు. స్కూల్ అసిస్టెంట్లు 5,6,7 తేదీల్లో, ఎస్జీటీలు 5,6,7,8 తేదీల్లో వెబ్ ఆప్షన్లు పెట్టుకునేందుకు అవకాశం కల్పించారు. అన్ని కేడర్లుకు చెందిన ఉపాధ్యాయుల బదిలీ ఉత్తర్వులు ఈ నెల 9న వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

COMPUTER COURSES

■ సెల్‌ఫోన్ రిపేరింగ్, కంప్యూటర్ రిపేరింగ్, M.S. ఆఫీస్, C, C++, ట్యాలీ, మాంటిస్సోరీ, బ్యూటీషియన్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు రాజీవ్ ఇనిస్టిట్యూట్‌లో అడ్మిషన్లు జరుగును. ఫోన్ : 94403 01948 [V- 2934]

Real Estate

FLAT FOR SALE

■ 2 BHK - 700 Sft. N/E Cornor VUDA Approved E/W Flats with all Facilities Available, Ready to Move 100% Vasthu, Midilapur Colony, Madhurawada. Ph : 94914 38714 [V- 794462]

■ 3BHK Flat for Sale 1620Sft. North Rs. 89L, Near CMR Central. Vizag. Contact : 9246698272, 9347081979. [HA-2262]

PLOT FOR SALE

■ 240 Sq.Yards, VUDA Approved 1 km From Atchutapuram Junction, 40" Road, Ready to Construction. SSR Raghu Ram Avune. Ph : 94945 22227 [V-794465]

■ విజయనగరం జొన్నాడ విలేజ్‌లో VUDA Plots 400 Sqyds వెస్ట్ ఫేసింగ్ హైవేకి 1/2 కి.మీ. దూరంలో అమ్మకంనకు కలదు. ఫోన్ : 89786 05566 [V- 794609]

■ 5 లక్షలకే 111 గజాలు గ్రేటర్ విశాఖ మున్సిపాలిటి, 77వ వార్డు వెంటనే ఇల్లు కట్టుకొనేల 166, 200 గజాల బిట్లు 40 కలవు. EMI కలదు. ఫోన్ : 73864 14017 [V- 794461]

Services

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10536]

Wanted

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786385]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 7989951063 [G-786408]

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థకు సీతమ్మధార, ఉషోదయ జం॥, కొత్తవలస, అనకాపల్లి పరిసర ప్రాంతాలలో పని చేయుటకు 50 మంది గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. మంచి జీతం. ఫోన్ : 78932 67039, 99639 49502 [V- 1624]

■ Wanted Teachers to Teach Primary Classes for Telugu & English, Social and Inchage. Sri Kumar's Talent School, kanithi Road, Gajuwaka. Ph : 98490 80588, 99667 47775 [V- 794466]

■ వైజాగ్‌లో Yendada వద్ద అపార్ట్‌మెంట్లలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 12 వేలు. ఫోన్ : 99634 23545, 97051 56333 [V- 1919]

■ Wanted Accountant (Tally, Excel & M.S. Word), Receptionist & Dental Assistant for Reputed Dental Hospital. Contact : 90003 68548 [V- 36482]

■ Wanted Freshers / Exp. Admin Executives with any Degree for Reputed IT Firm. Ph : 97037 85023 [V- 3683]

■ వైజాగ్‌లో ప్రముఖ కాస్మోటిక్ క్లినిక్‌లో పని చేయుటకు లేడీ కౌన్సిలర్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. జీతం : 15000 నుండి 20 వేలు + ఇన్సెంటివ్ ✆ : 93926 51279 [R- 5898]

■ Vizag రిలయన్స్ రిటైల్ నందు పని చేయుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్స్ కావలెను. Qlf. ITI / Diploma. Sal.+ ESI+ PF కలదు. ✆ 96666 35187 [B-139]

■ ప్రముఖ MNC కంపెనీ (లంకెపాలెం, పరవాడ) లో పనిచేయుటకు హౌస్ కీపింగ్ వర్కర్స్, సర్వీస్ బాయ్స్, Cooks కావలెను. భోజనం+వసతి కలదు. ఫోన్: 9866355113 [HA-11222]

■ హరేకృష్ణ హోంజేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:16K-18K. ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్ : 9640258899 [HA-250]

■ పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు క్రీమ్ సిటీ నందు పనిచేయడానికి యువకులు కావలెను. జీతం+ఉచిత భోజనం+టిఫిన్, రూమ్ వసతి కలదు. ఫోన్ : 9490165188, 7569852204 [HA-251]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను

అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

తలుచుకుంటే వణుకొస్తోంది

- ఏం జరిగిందో తెలుసుకునేందుకు గంట సమయం పట్టింది
- మొబైల్ ఫ్లాష్ లైట్ వేసే మాతో ప్రయాణం చినవారు వెతకజీవులుగా కనిపించారు
- దేవుడు పునర్జన్మ ఇవ్వడం వల్లే.. ఇక్కడికి రాగలిగాం..
- బాధలో ఉన్నప్పుడు భరోసా ఇస్తూ ప్రభుత్వం చేసిన సాయం మరువలేనిది
- విశాఖ చేరుకున్న రైలు ప్రమాద బాధిత ప్రయాణికులు

మాటలకందని విషాదం.. మనసుల్ని చిదిమేసింది.. ప్రమాదం జరిగి.. 60 గంటలు గడుస్తున్నా.. ఎవరు ఎక్కడున్నారో..? ఎలా ఉన్నారో తెలియని హృదయ విదారక దృశ్యాలే కనిపిస్తున్నాయి. భయానక ఉత్పాతం నుంచి అదృష్టవశాత్తూ బయటపడి.. సొంతూళ్లకు తిరిగివచ్చిన వారంతా.. తమకు పునర్జన్మ లభించిందని చెబుతున్నారు. ఒడిశాలో శుక్రవారం రాత్రి జరిగిన ఘోర ప్రమాదంలో చిక్కుకొని ఎలాగోలా బయటపడి వచ్చేసినా.. ఇంకా ఆ రాత్రి తమ జీవితాల్లో కాళరాత్రిలా కళ్లముందే కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరుగాని ఊరులో ప్రమాదపుటంచుల్లో హాహాకారాల మధ్య జీవనం గడుపుతూ ప్రతి నిమిషం భయం వెంటాడుతున్న తమకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన సాయం మరువలేనిదని చెబుతున్నారు. విశాఖ చేరుకున్న పలువురు బాధితుల కన్నీటి కథలివీ..

– సాక్షి, విశాఖపట్నం/మహరాణిపేట



కాళీమాతే కాపాడింది..!

- తీర్థయాత్రకెళ్లి వస్తుండగా ప్రమాదం
- మాలో ఏడుగురూ బతికి బయటపడ్డాం
- రైలు ప్రమాద బాధితుడు సత్యం



సాక్షి, విశాఖపట్నం: నగరంలోని జాలరిపేట, వాడపేటల నుంచి ఏడుగురు గత నెల 27న తీర్థయాత్రకు బయల్దేరారు. వీరు తొలుత కాశీ వెళ్లి విశ్వేశ్వరుని, అనంతరం కోల్‌కతాలోని కాళీమాతను దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో ఈనెల రెండో తేదీన కోల్‌కతాలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఎక్కారు. వీరిలో ఎస్–1లో ఇద్దరు, ఎస్–4 బోగీలో ఐదుగురు ఉన్నారు. వీరెక్కిన రైలు ఒడిశాలోని బహనగ వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగానూ, ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు. వీరు ఆదివారం ఉదయం ఓ వాహనంలో విశాఖ చేరుకున్నారు. ప్రమాద బాధితుల్లో ఒకరైన జాలరిపేటకు చెందిన ఎం.సత్యంకు బాధితుల తరఫున ప్రభుత్వం రవాణా ఖర్చుల కింద రూ.30 వేల చెక్కును మంత్రి బొత్స సత్యనారాయణ ఆదివారం కలెక్టరేట్‌లో అందజేశారు. ఈ సందర్భంగా రైలు దుర్ఘటనపై సత్యం 'సాక్షి'తో మాట్లాడారు. 'ప్రమాదం జరిగే సమయానికి మేం ఎంతో సరదాగా కబుర్లు చెప్పుకుంటున్నాం. ఇంతలో పెద్ద శబ్దంతో భారీ కుదుపు. క్షణాల్లోనే బోగీలు తిరగబడ్డాయి. అంతా అరుపులు.. కేకలు. ఏం జరిగిందో తెలిసే లోగానే బోగీ అంతా రక్తసిక్తం. చాలామంది చనిపోయారు. మాపైనా చాలా మంది పడిపోయారు. నాతో ఉన్న రాజు, రమణలకు బాగా దెబ్బలు తగిలాయి. నాకు, నా భార్యకు స్వల్ప గాయాలయ్యాయి. మేం బతుకుతామన్న నమ్మకం లేదు. మాతోటి ప్రయాణికుడు సీహెచ్ రాజు కారుతున్న రక్తాన్ని లెక్క చేయకుండా మమ్మల్ని బతికించాడు. లేదంటే మేమంతా చనిపోయేవాళ్లం. ఆ కలకత్తా కాళీమాతే మమ్మల్ని బతికించింది.' అని కన్నీటి పర్యంతమవుతూ సత్యం చెప్పాడు.

పడిపోయిన బోగీలోనే 40 నిమిషాలు



నేను, నా భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి రైలులో ప్రయాణిస్తున్నాం. సాయంత్రం టీ తాగి పిల్లలతో కబుర్లు చెప్పుకుంటున్నాం. ఇంతలో భారీ శబ్దంతో మా బోగీ కుదుపునకు గురైంది. బాంబు పేలిందేమోనని భయంతో వణికిపోయాం. బోగీ పక్కకు ఒరిగిపోయింది. పిల్లలు, నేను, నా భార్య.. తోటి ప్రయాణికులంతా చెల్లాచెదురైపోయాం. 40 నిమిషాలకు పైగా బోగీలోనే ఉండిపోయాం. మా పిల్లలు కాసేపు కనిపించలేదు. నా భార్య నొప్పితో విలవిల్లాడుతోంది. మా సీట్లకు రెండు సీట్ల దూరంలో పిల్లలు లగేజీలపై పడటంతో ఎలాంటి గాయాలు కాలేదు. గ్రామస్తులు వచ్చి సాయం చేశారు. పిల్లల్ని బయటకి పంపించాం.. నా భార్యని పైకి లాగారు. తర్వాత నేను బయటికి వచ్చాను. ముందుకెళ్లి చూస్తే చాలామంది చనిపోయి ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారుల్ని, మంత్రుల్ని పంపించిందని చెప్పడంతో వాళ్ల వద్దకు వెళ్లాను. ట్రైన్‌లో వైజాగ్ వచ్చేశాం. సెవెన్‌హిల్స్ హాస్పిటల్‌లో నాకు, నా భార్యకు మెరుగైన వైద్యం అందుతోంది. సీఎం వైఎస్ జగన్ మాకు వైద్యం చేయిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి మన రాష్ట్రానికి చెందిన వారిని తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేసిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం.

– లోకేష్, ప్రమాద బాధితుడు

బతికున్నానంటే నమ్మలేకపోతున్నాం



ఒక్కసారిగా కుదుపు వచ్చి పడిపోయాను. నా మీద బ్యాగులు, మనుషులు పడిపోయారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాను. కాసేపటి తర్వాత కళ్లు తెరిస్తే.. కొందరు నన్ను మోసుకొంటూ అంబులెన్స్ దగ్గరికి తీసుకొచ్చారు. అక్కడ డాక్టర్లు మొత్తం చెక్ చేశారు. అప్పటి వరకు ఏం జరిగిందో.. ఎందుకు పడిపోయానో తెలీదు. పక్కనున్న వాళ్లని అడిగితే.. రైళ్లు గుద్దుకున్నాయని చెప్పారు. కళ్లముందే శవాల గుట్టలు కనిపించాయి. కొందరు తమ వాళ్లు కనిపించక.. రక్తాలతో అటు ఇటు పరుగెడుతున్నారు. నాకు నా కుటుంబం గుర్తొచ్చింది. భయంతో వణికిపోయాను. నా భర్తకి అప్పటికే దెబ్బలు తగిలున్నాయి. ఆయన నా దగ్గరికి వచ్చారు. ఆయన్ని చూడగానే ఊపిరి వచ్చింది. ప్రభుత్వ సహకారంతో ఇక్కడి వచ్చాం. చాలా బాగా తీసుకొచ్చారు. దారిలో భోజనాలు, పళ్ల రసాలు అందిస్తూ.. జాగ్రత్తగా చూసుకుని వైద్యం అందిస్తున్నందుకు సీఎంకు కృతజ్ఞతలు చెబుతున్నాం.

– భారతి, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం

ఇలాంటి ఘోరాన్ని ఎవరూ చూడకూడదు



ఖరగ్‌పూర్ పెళ్లికి వెళ్లి.. కోరమండల్‌లో తిరిగి వస్తున్నాం. ఎస్–3 బోగీలో ఉన్నాం. సాయంత్రం చిన్నగా కునుకు తీస్తున్నాను. ఇంతలో ఒక్కసారిగా బండి జర్క్ అయినట్లు అయింది. ఫాస్ట్‌గా ట్రైన్ వెళ్తోంది కదా.. అందుకే అనుకున్నాను. ఒక్క క్షణంలో కింద పడిపోయాను. నాపైన లగేజీలు, పై బెర్త్‌లో ఉన్న ఇద్దరు పడిపోయారు. బోగీలో జనమంతా ముద్దగా పడిపోయాం. పైనున్న ఒక్కొక్కరూ లేచి ఒకరికొకరం సాయం చేసుకుని బయటపడ్డాం. అప్పటికే.. అందరికీ దెబ్బలు తగిలాయి. నేనైతే స్పృహ కోల్పోయాను. కాసేపటికి ఎవరో నలుగురు ముఖంపై నీళ్లు చల్లితే దుకాణం వద్ద ఉన్నాను. వాళ్లు నా ప్రాణాలు కాపాడారు. ఏం జరిగిందని అడిగితే.. ఘోరం గురించి చెప్పారు. తల్లడిల్లిపోయాను. నా భార్య కోసం వెతికితే.. ఆమె క్షేమంగా ఇంకో చోట ఉందని చెప్పారు. వెంటనే నన్ను అక్కడికి తీసుకెళ్లమని చెప్పాను. దారిలో వెళ్తుంటే.. శవాలను, గాయపడిన వారిని మోసుకెళ్తున్నారు. అది చూశాక దేవుడా.. ఇలాంటి ఘోరాన్ని ఇంకెవరూ చూడకుండా కాపాడు స్వామీ అని మొక్కుకున్నాను. రాష్ట్ర ప్రభుత్వం, బంధువుల సహకారంతో విశాఖ వచ్చేశాను. ఇక్కడ మంచి వైద్యం అందిస్తున్నారు.

– మాధవరావు, బుచ్చిరాజుపాలెం

షాక్ నుంచి తేరుకోవడానికి చాలా సమయం పట్టింది



షాలిమార్‌లో రైలు ఎక్కాను. వైజాగ్‌లో దిగాల్సి ఉంది. నేను దివ్యాంగుల కోచ్‌లో ఉన్నాను. భారీ శబ్దం వినిపించింది. మా బోగీ.. గూడ్స్ రైలుకు ఇటువైపున పడిపోయింది. అటు పడి ఉంటే.. ఇప్పుడు మాట్లాడేందుకు ఉండేవాడిని కాదేమో. మా బోగీలో నా పక్కన కూర్చున్న వారిలో ఒకరు అక్కడికక్కడే చనిపోయారు. అది చూసి నాకు భయం మొదలైంది. నరకం కనిపించింది. అతి కష్టమ్మీద.. బోగీ నుంచి బయటకు వచ్చాను. ఏమి కనిపించ లేదు. చాలా మంది ఏడుపులు, కేకలు వినిపిస్తున్నాయి. నా మొబైల్‌లో లైట్ వేసి చూశాను. చాలా మంది రక్తంతో అటు ఇటు తిరుగుతున్నారు. బోగీలో అటు ఇటు.. ఎగిరి పడటం వల్ల.. ఒళ్లంతా నొప్పులైపోయాయి. నా జీవితాంతం ఈ ప్రమాదం నా కళ్లముందే కనిపిస్తుంటుందేమో. వెంటనే ఆదుకొని వైజాగ్ తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

– శంకర్‌రావు, పాతర్లపల్లి గ్రామం, రణస్థలం, శ్రీకాకుళం